# నేరడిగొండ మార్కెట్ యార్డ్‌లో పేరుకుపోయిన మొక్కజొన్న,జొన్న నిల్వలు







శుక్రవారం 29 మే 2026 పేజీలు : 8





దేశవ్యాప్తంగా ఉద్యోగాల కోసం యువత తీవ్ర పోటీని ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఎంతో కష్టపడి సాధించిన ఉద్యోగాన్ని కొందరు నిర్లక్ష్యంగా కోల్పోయే పరిస్థితులు సింగరేణిలో కనిపిస్తున్నాయి. బ్యాంకింగ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల మాదిరిగానే సింగరేణి ఉద్యోగాల కు కూడా భారీ స్థాయిలో పోటీ నెలకొంది. వందల ఉద్యోగాలకు లక్షలాది మంది పరీక్షలు రాసే పరిస్థితి ఉండగా, ఇప్పటికే ఉద్యోగం పొందిన కొందరు యువ కార్మికులు మాత్రం డ్యూటీలకు గైర్హాజరవుతూ ఉద్యోగాన్నే ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని సింగరేణి యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

సింగరేణిలో ఉద్యోగుల గైర్హాజర్ లపై కొరడాకు సిద్ధం అవుతున్న అంశం పై "ప్రజాజ్యోతి" లో ప్రత్యేక కథనం

**సింగరేణిలో తక్కువ మస్టర్లకు ఉద్యోగంపై వేటు..!**

**హాజరు శాతం పడిపోతే సస్పెన్షన్ నుంచి డిస్మిస్ వరకు చర్యలు**

**ఏడాదిలో 100 మస్టర్ల లోపు ఉంటే కఠిన నిర్ణయాలకు యాజమాన్యం సిద్ధం**

## ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంచిర్యాల చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బక్రీద్ పండుగ వేడుకల్లో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి పాల్గొన్నారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండుగ శు భాకాంక్షలు పంచుకున్నారు.

## ధాన్యం నిల్వలు వెంటనే గోదాములకు తరలించాలి

**రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి**



# బయటకు వెళ్లే వారు తరచూ నీరు తాగుతూ ఉండాలి

## జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్

## వడదెబ్బ, పొగాకు అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమం




**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ మరియు బెల్లంపల్లి చౌరస్తాలో వడదెబ్బ నివారణ చర్యలు, పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వేసవి తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అత్యవసర పరిస్థితులు ఉంటేనే బయటకు వెళ్లాలని, బయటకు వెళ్లే వారు తరచూ నీరు తాగుతూ ఉండాలని, ప్రతి ఒక్కరూ తమ వెంట నీటి బాటిల్ తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు త్వరగా వడదెబ్బకు గురయ్యే అవకాశముందని తెలిపారు. అందువల్ల వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇళ్లలో ఉండే వృద్ధులు, బయట ఎండలో పనిచేసే కార్మికులు, పిల్లలు, పెద్దలు వేడి కారణంగా అలసటకు గురికాకుండా ఓఆర్ఎస్‌ను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరమని, వివిధ రకాల వ్యాధులకు దారితీస్తుందని వివరించారు. బెల్లంపల్లి చౌరస్తాలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేశారు. వడదెబ్బ లక్షణాలైన తల తిరగడం, వికారము, తీవ్ర అలసట, తలనొప్పి, జ్వరం వంటి సమస్యలు కనిపించిన వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలని సూచించారు. తరచూ నీరు తాగుతూ ఉండాలని, శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి భారతి (ఆర్టీసీ సమన్వయకర్త), డిపి రావు భీమయ్య, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఎపిడిమాలజిస్ట్ శ్రీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను త్యాగం, కరుణ,శాంతికి ప్రతీకగా భావించాలి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ వేడుకలు

## ఈద్గాలు, మసీదుల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు





**మంచిర్యాల, మే 28 (ప్రజాజ్యోతి):** బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను త్యాగం, కరుణ, శాంతికి ప్రతీకగా భావించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించు కుని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, కరుణ, శాంతి కి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఈద్గాలు, మసీదుల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రార్థనల సమయంలో ఎలాంటి అంతరాయం కలగ కుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. ప్రజలంతా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ సోదరభావంతో పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈద్గాలు, మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సీపీ సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు స్థానిక పోలీసులను లేదా డయల్-100ను సంప్రదించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## చికిత్స నిమిత్తం 5 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే.



**జన్నారం,మే28(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన కండ్ల రాములు కుమార్తె ప్రేమలత ఆటోఇమ్యూన్ ఎన్సెఫాలిటీస్ అనే తీవ్రమైన ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నది, ఆమెకు అత్యవసర శస్త్ర చికిత్స కోసం దాదాపు 5 లక్షలకు వరకు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం రోజున ఆమె కుటుంబ సభ్యులకు రూపాయలు 5 లక్షల ఎల్ఓసి అందజేశారు. చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## విద్యుత్ కోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మండలవాసులు

**జన్నారం,మే28(ప్రజాజ్యోతి)** ఎండల తీవ్రత, ఉక్కపోతకు తోడు విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలతో మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్రకటిత కోతలు సాంకేతిక సమస్యల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ నిలిచిపోతుండటంతో చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు.మండుతున్న ఎండల వేడిమికి తోడు, కరెంటు లేకపోవడంతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది.మోటార్లు నడవక రైతులు, చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు నష్టపోతున్నాయి.విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు గుక్కెడు నీటి కోసం అల్లాడాల్సి వస్తోంది. అసలే ఎండలకు తట్టుకోలేకపోతున్న జనాలకు ఈ అప్రకటిత విద్యుత్ కోతల వలన తట్టుకోలేక పోతున్నారు. విద్యుత్ కోతలు లేకుండా అధికారులు, రాజకీయ నాయకులు చర్యలు తీసుకోవా లని మండల వాసులు కోరుతున్నారు.

## బక్రీద్ పండగ సందర్భంగా వీ.ఖా. సంస్థ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.



**తాండూరు మే 28 (ప్రజా జ్యోతి)**తాండూర్ గ్రామంలోని సంస్థ వారి ఆధ్వర్యంలో గురువారం రోజున బక్రీద్ పండుగ సందర్భంగా 200 మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సమస్త సభ్యులు ఎండి దావూద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగ రోజున వీ:ఖా కుటుంబ సభ్యుల వారి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఈసారి కూడా ప్రతి సంవత్సరం లాగే 200 మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మరియు ఎండ తీవ్రతను చూసి పేద ప్రజలకు అన్నదానంతో పాటు చల్లటి మంచినీళ్ల సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో వీ:ఖా సంస్థ సభ్యులు జక్రియ,ఇలియాస్ ఈస, సుబుర్, ఇబ్రహీం, సిద్ది క్ జుబేర్. కుటుంబ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**జన్నారం,మే28(ప్రజాజ్యోతి)**తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటరీ అడహాక్ కమిటీ సభ్యులు పులి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారక రాము జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, కూడు, గూడు, నీడ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను తయారుచేసిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రావు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షుడు గంధం పద్మారావు,ముత్యంపెల్లి నవీన్,పులిశెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో తహశీల్దార్ల బదిలీలు.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):** తెలంగాణా రాష్ట్రంలో 12 మంది తహశీల్దార్ల బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ (సర్వీసెస్-×) శాఖ జి.ఓ.ఆర్.టి. నం.298, తేదీ 27-05-2026 ప్రకారం పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు, పోస్టింగ్‌లు తక్షణమే అమల్లోకి వచ్చేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉత్తర్వుల ప్రకారం నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న మోతీరామ్.ఎ ను డీఆర్ఓగా మంచిర్యాలకు, కరీంనగర్ జిల్లాకు చెందిన బి.రాజేశ్వరిని డీఆర్ఓగా పెద్దపల్లికి, పెద్దపల్లి జిల్లాకు చెందిన కె.వై.ప్రసాద్‌ను డీఆర్ఓగా జగిత్యాలకు బదిలీ చేశారు. అలాగే వనపర్తి జిల్లాకు చెందిన ఆర్.పాండును నాగర్‌కర్నూల్‌కు, ఖమ్మం జిల్లాకు చెందిన వి.రవికుమార్‌ను ములుగుకు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందిన జె.స్వామిని కరీంనగర్‌కు డీఆర్ఓలుగా పోస్టింగ్ ఇచ్చారు. ఇక నాగర్ కర్నూల్‌కు చెందిన ఎ.పాండును కామారెడ్డికి, జనగామ జిల్లాకు చెందిన సిహెచ్. శ్రీకాంత్‌ను మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్ పీఏగా నియమించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన ఎం.సుదర్శన్ రెడ్డిని సిద్దిపేట ఎస్‌డీసీ ఎల్ఏ యూనిట్-××కు, ఖమ్మం జిల్లాకు చెందిన ఎం.రమాదేవిని నల్గొండ ఎస్‌డీసీ ఎల్ఏ యూనిట్-××కు, పెద్దపల్లి జిల్లాకు చెందిన జి.కుమారస్వామిని సిరిసిల్ల ఎస్‌డీసీ ఎల్ఏకు, కరీంనగర్ జిల్లాకు చెందిన ఎన్.వెంకట్ రెడ్డిని కరీంనగర్ ఎస్‌డీసీ ఎల్ఏగా పోస్టింగ్ ఇచ్చారు. సంబంధిత అధికారులు వెంటనే కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**



**జన్నారం,మే28(ప్రజాజ్యోతి)**త్యాగం స్నేహం పవిత్రత దయా గుణానికి ప్రత్యేకంగా నిలిచిన బక్రీద్ పండగను మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో గురువారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రం లోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగణం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మానవాళిని జాగృతపరచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే పవిత్రమైన ఈ బక్రీద్ వేడుక ను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సమాజంలో సామరస్యాన్ని పెంపొందించాలని, శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షించారు.

## పెన్షన్ క్లెయిమ్‌లు, ఉద్యోగుల సంక్షేమంపై....

**సీసీఎల్--సీఎంపీఎఫ్‌వో అధికారుల చర్చలు**



**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్‌వో) అధికారులు హైదరాబాద్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, ఐఏఎస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాధవ్, ఐఆర్టీఎస్‌లతో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పెన్షన్ క్లెయిమ్‌లు, ఉద్యోగుల సంక్షేమం, సంస్థల మధ్య సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఎస్‌సీసీఎల్ నుంచి సమర్పించిన క్లెయిమ్‌లలో ఉన్న అక్రమ అడ్వాన్స్ క్లెయిమ్‌లు, పెన్షన్ క్లెయిమ్‌లలో తక్కువ డిపాజిట్ల సమస్యలను సీఎంపీఎఫ్‌వో అధికారులు ఎస్‌సీసీఎల్ యాజమాన్యానికి వివరించారు. ఈ అంశాలపై స్కీమ్ మరియు చట్ట నిబంధనలకు అనుగుణంగా తగిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బి. వెంకన్న జాధవ్ మాట్లాడుతూ, ఎస్‌సీసీఎల్ వెల్ఫేర్ అధికారుల కోసం సీఎంపీఎఫ్‌వో నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ మరియు ప్రివెంటివ్ విజిలెన్స్ శిక్షణ కార్యక్రమాన్ని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు అవగాహన పెంపొందించడంతో పాటు, విజిలెన్స్ వ్యవస్థలను బలోపేతం చేసి, సంక్షేమ అంశాల నిర్వహణలో పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ఎస్‌సీసీఎల్ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీఎంపీఎఫ్‌వో ప్రాంతీయ కార్యాలయం కొత్తగూడెం నుంచి వంశీధర్ కుసుంబ, పి. చిరంజీవి, సీఎంపీఎఫ్‌వో గోదావరిఖని ప్రాంతీయ కార్యాలయం నుంచి భరత్ కుమార్ ఏవై, డాక్టర్ గోవర్ధన్ లు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ త్యాగం, భక్తి, సోదరభావానికి ప్రతీక

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 28, మే (ప్రజాజ్యోతి):** బక్రీద్ పండుగ పవిత్రమైన పండుగ అని, ముస్లిం సోదరుల జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదరులకు ఆయన గురు వారం హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముస్లిం సోదరులు అందరూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని, పరస్పరం శుభాకాం క్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. బక్రీద్ పండుగ త్యాగానికి, దైవభక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సహనం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే గొప్ప పండుగగా బక్రీద్ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం దుల్ హిజ్జా నెలలో వచ్చే ఈ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బంధుమిత్రులను కలుసుకుని ఆనందాన్ని పంచుకుంటారని తెలిపారు. పేదలకు దానధర్మాలు చేయడం ద్వారా మానవతా విలువలను చాటిచెప్పే పండుగగా బక్రీద్ నిలుస్తుందని ఎమ్మెల్యే అ న్నారు. జిల్లా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో సంతోషంగా జీవించాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆకాంక్షించారు.

## బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు

**పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాలలో బక్రీద్ పండుగ వేడుకలను గురువారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ప్రధాన ప్రార్థనా మందిరాలైన ఖాదీమ్ ఈద్గా మరియు క్వారీ రోడ్ ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, సహనం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈద్గాహ్‌ల వద్ద పండుగ వాతావరణం నెలకొని చిన్నారులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ మాజీ అధ్యక్షులు గాదె సత్యం, కార్పొరేటర్లు పెట్టం స్వరూప-లక్ష్మణ్, అబ్దుల్ సత్తార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, సీనియర్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, ఎర్రం తిరుపతి, మాజీ కౌన్సిలర్లు వంగ తిరుపతి, పల్లె రాజన్నతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీబీజీకే నాయకులు మరియు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉద్యోగుల గైర్హాజర్ లపై కొరడాకు సిద్ధం అవుతున్న అంశం పై

**“ప్రజాజ్యోతి” లో ప్రత్యేక కథనం ..........సింగరేణిలో తక్కువ మస్టర్లకు ఉద్యోగంపై వేటు..!**

**హాజరు శాతం పడిపోతే సస్పెన్షన్ నుంచి డిస్మిస్ వరకు చర్యలు**

**ఏడాదిలో 100 మస్టర్ల లోపు ఉంటే కఠిన నిర్ణయాలకు యాజమాన్యం సిద్ధం**






**మంచిర్యాల, మే 28 (ప్రజాజ్యోతి):**ందేశవ్యాప్తంగా ఉద్యోగాల కోసం యువత తీవ్ర పోటీని ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఎంతో కష్టపడి సాధించిన ఉద్యోగాన్ని కొందరు నిర్లక్ష్యంగా కోల్పోయే పరిస్థితులు సింగరేణిలో కనిపిస్తున్నాయి. బ్యాంకింగ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల మాదిరిగానే సింగరేణి ఉద్యోగాలకు కూడా భారీ స్థాయిలో పోటీ నెలకొంది. వందల ఉద్యోగాలకు లక్షలాది మంది పరీక్షలు రాసే పరిస్థితి ఉండగా, ఇప్పటికే ఉద్యోగం పొందిన కొందరు యువ కార్మికులు మాత్రం డ్యూటీలకు గైర్హాజరవుతూ ఉద్యోగాన్నే ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని సింగరేణి యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేస్తోంది.సంస్థవ్యాప్తంగా ఏడాదిలో 100 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదైతే కఠిన చర్యలు తీసుకునే విధంగా యాజమాన్యం ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేస్తోంది. గతంలో ఏరియాల వారీగా అమలులో ఉన్న నిబంధనలను ఇప్పుడు మొత్తం సింగరేణి వ్యాప్తంగా ఒకే విధానంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

**యువ ఉద్యోగులే ఎక్కువగా గైర్హాజరు...............**

ప్రస్తుతం సింగరేణిలో సుమారు 39 వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, అందులో 16 వేల మందికి పైగా యువ ఉద్యోగులే ఉన్నారు. ముఖ్యంగా మెడికల్ ఇన్వాలిడేషన్, కారుణ్య నియామకాల ద్వారా పెద్ద సంఖ్యలో విద్యావంతులైన యువత ఉద్యోగాల్లోకి వచ్చారు. సాఫ్ట్‌వేర్, ఎంబీఏ, ఎంటెక్, బీటెక్ వంటి అర్హతలు కలిగిన వారు కూడా సింగరేణి ఉద్యోగాలను ఎంచుకున్నారు. అయితే ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా కొందరు తమ పాత వ్యాపకాలు, సాఫ్ట్‌వేర్ పనులు, వ్యక్తిగత వ్యాపారాలను వదులుకోకపోవడంతో డ్యూటీలకు దూరమవుతున్నారని అధికారులు గుర్తించారు. ఫలితంగా గైర్హాజరు శాతం పెరిగి ఉత్పత్తి, ఉత్పాదకతలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఉన్నతాధికారులు ఆందోళన చెందుతున్నారు.

**కౌన్సిలింగ్ చేసినా మారని తీరు......1600 మందిపై నిఘా...**

సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టమని, ఉద్యోగాన్ని నిలబెట్టుకోవడం మరింత ముఖ్యమని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నుంచి కింది స్థాయి అధికారుల వరకు పలుమార్లు ఉద్యోగులకు సూచించినట్లు తెలిసింది. ఉద్యోగి కుటుంబ భవిష్యత్తు, తల్లిదండ్రుల పోషణ, కుటుంబ బాధ్యతలను గుర్తుచేస్తూ గనుల వారీగా, విభాగాల వారీగా ప్రత్యేక కౌన్సిలింగ్‌లు కూడా నిర్వహించారు. హాజరు శాతం పెంచుకోవాలని, గైర్హాజరు వల్ల సంస్థకు నష్టం జరుగుతుందని ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కూడా అవగాహన కల్పించినట్లు సమాచారం. అయినప్పటికీ కొందరు యువ ఉద్యోగులు “ఏమి కాదులే” అనే నిర్లక్ష్య ధోరణితో డ్యూటీలకు డుమ్మా కొడుతున్నట్లు యాజమాన్యం గుర్తించినట్లు తెలిసింది. సంస్థవ్యాప్తంగా దాదాపు 1600 మందికి




పైగా తరచూ గైర్హాజరవుతున్న ఉద్యోగుల జాబితాను యాజమాన్యం సిద్ధం చేసినట్లు సమాచారం. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) అన్ని ఏరియాల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఇక సింగరేణి సర్క్యులర్ ప్రకారం చుస్తే . మొదటి ఏడాది 100 మస్టర్ల లోపు ఉంటే రెండు ఇంక్రిమెంట్లు నిలిపివేత, రెండో ఏడాది కూడా అదే పరిస్థితి కొనసాగితే లోయర్ గ్రేడ్‌కు రివర్షన్ మూడో ఏడాది కూడా హాజరు మెరుగుపడకపోతే డిస్మిస్ వరకు చర్యలు తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అవసరమైతే సస్పెన్షన్, చార్జ్‌షీట్‌లు కూడా జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది.

**తగ్గుతున్న ఉద్యోగుల సంఖ్య....... ఉత్పత్తి లక్ష్యాలపై ప్రభావం......**

ఒకప్పుడు అనగా 1985–95 ప్రాంతం లో లక్షా 20 వేల మందికి పైగా ఉద్యోగులతో కళకళలాడిన సింగరేణి సంస్థ ప్రస్తుతం సుమారు 39 వేల మంది ఉద్యోగులతో కొనసాగుతోంది. పాతతరం ఉద్యోగులు పదవీ విరమణ పొందుతుండగా, 2017 తర్వాత కారుణ్య నియామకాల ద్వారా కొడుకు, కూతురు, అల్లుడు, కోడలు వంటి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ క్రమంలో దాదాపు 21 వేల మందికి పైగా యువ ఉద్యోగులు సంస్థలో చేరినట్లు అంచనా. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగాల్లోకి రావడం విశేషం. బొగ్గు పరిశ్రమల్లో పెరుగుతున్న పోటీ, ఉత్పత్తి లక్ష్యాల ఒత్తిడి నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ తరుణంలో గైర్హాజరు పెరగడం సంస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతోందని అధికారులు భావిస్తున్నారు. టార్గెట్‌లు చేరుకోవాలంటే ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని, హాజరు శాతాన్ని పెంచుకోవాలని యాజమాన్యం పదేపదే హెచ్చరిస్తోంది. తక్కువ మస్టర్లు నమోదైతే ఉద్యోగమే ప్రమాదంలో పడే పరిస్థితి వస్తోందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. “సింగరేణి ఉద్యోగం దొరకడం కష్టం... పోయిన తర్వాత తిరిగి రావడం అసాధ్యం” అంటూ సంస్థ వర్గాలు ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి.

## సింగరేణి -- జిందాల్ ఇండియా పవర్ మధ్య బొగ్గు సరఫరా ఒప్పందం



**మంచిర్యాల, 28,మే ( ప్రజా జ్యోతి ):**ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) మరియు బీసీ జిందాల్ గ్రూప్‌కు చెందిన జిందాల్ ఇండియా పవర్ లిమిటెడ్ మధ్య బొగ్గు సరఫరాకు సంబంధించి కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం నైనీ బొగ్గు గనుల నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల ప్రీమియం బొగ్గును జిందాల్ ఇండియా పవర్ సంస్థ కొనుగోలు చేయనుంది.తెలంగాణ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్‌సీసీఎల్ సంస్థ, ఒడిశా రాష్ట్రంలోని అంగుల్ జిల్లా డెరాంగ్‌లో ఉన్న జిందాల్ ఇండియా పవర్ 1,200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌కు ఈ బొగ్గును సరఫరా చేయనుంది. రెండు విడతలుగా 600 మెగావాట్ల చొప్పున ఏర్పాటు చేసిన ఈ విద్యుత్ కేంద్రం 2015లో కార్యకలాపాలు ప్రారంభిం చింది.1952లో స్థాపితమైన బీసీ జిందాల్ గ్రూప్‌ను శ్యామ్ సుందర్ జిందాల్ నాయకత్వం వహిస్తున్నారు. ఉక్కు, ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు, విద్యుత్ రంగాల్లో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగి స్తోంది. బీహార్, హర్యానా, ఢిల్లీ, నోయిడా రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలతో కుదుర్చుకున్న వివిధ విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏలు) ద్వారా ఒడిశా విద్యుత్ కేంద్రం అధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌తో పనిచేస్తోంది. ఎస్‌సీసీఎల్‌తో కుదిరిన ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఇంధన భద్రత, కార్యాచరణ సామర్థ్యం, ఇంధన వనరుల విభిన్నీకరణతో పాటు భవిష్యత్‌లో స్థిరమైన అభివృద్ధి సాధించడమే లక్ష్యమని బీసీ జిందాల్ గ్రూప్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఒప్పందం ఇరు సంస్థల మధ్య దీర్ఘకాలిక పరస్పర సహకారానికి దోహదపడనుందన్నారు.

## తాండూర్ లో ఘనంగా బక్రీద్ పండగ ప్రార్థనలు...



**తాండూరు మే 28 ప్రజాజ్యోతి** తాండూరు మండల కేంద్రంలోని తాండూరు గ్రామ జామా మసీద్ వారి ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పండగ ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా జామా మసీద్ ఇమామ్ అబ్దుల్ కరీం సాబ్ ఈద్ ఉల్ అజహా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి సోదర భావంతో మెలగాలని వారన్నారు ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది ముస్లిం సోదరులు ప్రార్థనలలో పాల్గొని బక్రీద్ పండగ జరుపుకున్నారు ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం వివిధ పార్టీల నాయకులు వచ్చి ముస్లిం సోదరులకు కలిసి పండగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ సదర్ అంజాదుల్లా ఖాన్ నాయబ్ సదర్ శజీఖాన్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అలాగే ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తాండూరు సీఐ దేవయ్య ఆధ్వర్యంలో ఎస్సై గట్టి బందోబస్తు నిర్వహించారు.

# తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ ఎప్పటికి ఉంటారు

**టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి**



**మంచిర్యాల, మే 28 (ప్రజాజ్యోతి):** తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ ఎప్పటికి ఉంటారని తెలుగుదేశం పార్టీ (టిడిపి) మరియు దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి నాయకులు కొనియాడారు .మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ (టిడిపి), దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మణిరామ్ సింగ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ జీవిత చరిత్రను, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చి చరిత్ర సృష్టించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజకీయ అవకాశాలు కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన మహానేతగా ఎన్టీఆర్ నిలిచారన్నారు. పార్టీ ఆవిర్భావానికి ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రెండు రూపాయలకే కిలో బియ్యం, మద్యపాన నిషేధం, పటేల్--పట్వారీ వ్యవస్థ రద్దు, మండల వ్యవస్థ పునరుద్ధరణ, జనతా వస్త్రాలు, రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. సింగరేణి ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వడం వంటి నిర్ణయాలు ఎన్టీఆర్ ఘనతగా పేర్కొన్నారు. అలాగే బీసీలకు రిజర్వేషన్లు, మహిళలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు, పేదలకు గృహ పథకాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, సింగరేణి ప్రైవేటీకరణను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కొత్త బొగ్గు గనులను ప్రారంభించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు టి. మణిరామ్ సింగ్, ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, సి.హెచ్. రమేష్, తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఆర్. గంగాధర్ గౌడ్, జిల్లా నాయకులు ఓ. జీవరత్నం, ఎస్.కె. అస్గర్ బాషా, ఎండి యాసీన్, ఎం. రాజయ్య, పుల్లూరి భూషణ్, బి. సత్యనారాయణ, మాదాసి గోపాల్, పి. రాములు, తివారి, గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది





బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, మే 28 (ప్రజా జ్యోతి):** ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంచిర్యాల చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బక్రీద్ పండుగ వేడుకల్లో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి పాల్గొన్నారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తమ కుటుంబం ఎప్పటినుంచో ముస్లిం సాంప్రదాయాలను గౌరవిస్తోందని, తన తండ్రి కాలం నుంచే ఆ అనుబంధం కొనసాగుతోందన్నారు. తాను ఇప్పటికీ షేర్వాణి ధరిస్తానన్నారు. చెన్నూరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ అభివృద్ధి కోసం రూ.50 లక్షల నిధులతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఖబ్రిస్తాన్ కోసం ప్రజలు భూమి కోరగా, ఆ ఫైలు ఇప్పటికే జిల్లా కలెక్టర్ వద్ద ఉందని, త్వరలోనే భూమి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం మహిళలకు ఇప్పటికే 400 కుట్టు మిషన్లు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే ఇక్కడి నుండి మైనారిటీ కళాశాల, పాఠశాలను ఇతర ప్రాంతానికి మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందని, అవి ఇక్కడే కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు . చెన్నూరు



మండలంలోని సోమనపల్లి గ్రామంలో రూ.250 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అదే ప్రాంతంలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌కు కూడా శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ ,మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ,అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికలతో ఉపరితల గనుల్లో నూటికి నూరు శాతం ఉత్పత్తికి కృషి చేయాలి

**సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు**



**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):**గత ఆర్థిక సంవత్సరంలో ఉపరితల గనుల్లో కాంట్రాక్టు ఒప్పంద సమస్యల కారణంగా ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలేదని, ఈసారి మాత్రం ముందస్తు ప్రణాళికలతో నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో గురువారం పర్యటించిన ఆయన, ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్‌తో కలిసి ఎస్ఆర్పీ ఓసీలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 12 టన్నుల క్రేన్‌ను ప్రారంభించారు. ఇంజనీరింగ్ విభాగంలోని ఎం సెక్షన్‌లో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి క్రేన్‌ను ప్రారంభించారు. అనంతరం ఉపరితల గనిలో ఉత్పత్తి, ఉత్పాదకత తీరుతెన్నులను పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత ఏడాది మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని రెండు ఉపరితల గనుల్లో కాంట్రాక్టు సమస్యల కారణంగా ఆశించిన ఉత్పత్తి జరగలేదన్నారు. ఈసారి ముందస్తు ప్రణాళికలతో పూర్తి స్థాయి ఉత్పత్తి సాధనకు అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ముఖ్యంగా యంత్రాల వినియోగంలో ఆపరేటర్లు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించా లని తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించి అందుబాటులోకి తెచ్చిన యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, నిర్లక్ష్యం వల్ల యంత్రాలు దెబ్బతింటే ఉత్పత్తికి ఆటంకం కలగడంతో పాటు మరమ్మతులకు అదనపు భారం పడుతుందన్నారు.ఇంజనీరింగ్ విభాగంలో మహిళా ఉద్యోగులు సేవలు అందించడం అభినందనీ యమని, మరింత నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.శ్రీరాంపూర్ ఏరియా నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యసాధనలో ఎస్ఆర్పీ ఓసీ కీలక పాత్ర పోషిస్తోందని ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. గత ఏడాది కాంట్రాక్టు సమస్యల తో ఉత్పత్తి ప్రభావితమై నప్పటికీ, ఈసారి ఓబీ కాంట్రాక్టు సమస్యలు పరిష్కారమవుతున్న నేపథ్యంలో నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.అనంతరం ఓసీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు పనులను పరిశీలించిన డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రైవేట్ ఓబీ కాంట్రాక్టు సిబ్బందితో మాట్లాడి ప్రతిరోజూ ఒప్పందం మేరకు ఓబీ తొలగింపు పనులు జరగాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, ఎస్వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం బ్రాంచి అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఆర్పీ ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, మేనేజర్ ఐ. శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు, డీజీఎం (సేఫ్టీ) విజయ్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్ రావు, అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు... మానవ జీవితానికి పెరుగుతున్న ముప్పు

**మంచిర్యాల, 28 , మే (ప్రజా జ్యోతి):** ప్రతి సంవత్సరం వేసవి కాలం ప్రారంభమవుతూనే దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయి. ఒకప్పుడు మే నెలకే పరిమితమైన తీవ్ర ఎండలు, ఇప్పుడు మార్చి నుంచే ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, పట్టణీకరణ, కాలుష్యం వంటి కారణాలతో "హీట్ వేవ్స్" అనే తీవ్రమైన ఉష్ణ తరంగాలు మరింత పెరుగుతున్నాయి. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మే 29న జరుపుకునే "జాతీయ ఉష్ణతాప అవగాహన దినోత్సవం" ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించు కుంది. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు... ప్రాణాలను కాపాడే హెచ్చరికగా భావించాల్సిన రోజు. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఒడిశా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో 45 నుండి 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గ్రామాల్లోనే కాదు, నగరాల్లో కూడా రోడ్లు మండిపోతున్న పరిస్థితి నెలకొంది. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, కూలీలు, వీధి వ్యాపారులు అత్యధికంగా ప్రభావితమవుతున్నారు. వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్నాయని శాస్త్రవేత్తలు పదే పదే హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని ధ్వంసం చేయడం భవిష్యత్తు తరాలకు తీవ్రమైన ప్రమాదంగా మారుతోంది. తీవ్ర ఎండల కారణంగా "హీట్ స్ట్రోక్" అనే ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరగడం వల్ల మెదడు, గుండె, మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. సమయానికి చికిత్స అందకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. తలనొప్పి, వాంతులు, తల తిరగడం, అలసట, స్పృహ కోల్పోవడం, శ్వాసలో ఇబ్బందులు, అధిక జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి కనిపించిన వెంటనే వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించి నీరు ఇవ్వాలి. అవసరమైతే వెంటనే వైద్య సహాయం అందించాలి. ఎండల తీవ్రత అందరినీ ప్రభావితం చేస్తున్నప్పటికీ పేద వర్గాలు ఎక్కువగా నష్టపోతున్నారు. నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు, డెలివరీ సిబ్బంది, వీధి వ్యాపారులు రోజంతా ఎండలో పనిచేయాల్సి వస్తోంది. తగిన విశ్రాంతి లేకుండా, తగినంత నీరు లేకుండా పని చేయడం వల్ల అనేక మంది ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు.




గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. చెట్లు తగ్గిపోవడం వల్ల గ్రామాల్లో కూడా వేడి తీవ్రత పెరుగుతోంది. నగరాల్లో భారీ భవనాలు, సిమెంట్ రోడ్లు, వాహనాల కాలుష్యం కారణంగా "హీట్ ఐలాండ్ ఎఫెక్ట్" పెరుగుతోంది. అంటే నగరాలు చుట్టుపక్కల ప్రాంతాల కంటే ఎక్కువ వేడిగా మారుతున్నాయి. చెట్లు లేకుండా కాంక్రీట్ నిర్మాణాలు పెరగడం వల్ల ఉష్ణోగ్రతలు రాత్రిపూట కూడా తగ్గడం లేదు. ప్రతి ఇంటి ముందు ఒక చెట్టు నాటితేనే భవిష్యత్తులో కొంత ఉపశమనం లభిస్తుంది. పర్యావరణ పరిరక్షణ ఇప్పుడు ఒక ఉద్యమంగా మారాల్సిన అవసరం ఉంది. ప్రజలను ఎండల బారిన పడకుండా కాపాడటానికి ప్రభుత్వాలు అత్యవసర చర్యలు చేపట్టాలి. ప్రతి జిల్లాలో హీట్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలి. బస్ స్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో చల్లని తాగునీరు ఏర్పాటు చేయాలి. మధ్యాహ్న సమయంలో కూలీల పనిగంటలను తగ్గించాలి. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా పెంచాలి. పాఠశాలల సమయాలను ఉష్ణోగ్రతలకు అనుగుణంగా మార్చాలి. చెట్ల పెంపకాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలి. ప్రజలకు హీట్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. తీవ్ర ఎండల సమయంలో ప్రజలు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలి. తరచూ నీరు తాగాలి. మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తీసుకోవాలి. పలుచని పత్తి దుస్తులు ధరించాలి. తలకు టోపీ లేదా గుడ్డ కట్టుకోవాలి. చిన్నారులను వాహనాల్లో ఒంటరిగా వదిలేయకూడదు. వృద్ధులను ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలి. ఉష్ణోగ్రతలు పెరగడం అనేది కేవలం వాతావరణ సమస్య కాదు... ఇది జీవన సమస్య. ప్రకృతిని నాశనం చేస్తే మానవజాతి మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది. చెట్లను కాపాడటం, నీటిని సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ హిత జీవనశైలిని అవలంబించడం ఇప్పుడు అత్యవసరం. జాతీయ ఉష్ణతాప అవగాహన దినోత్సవం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది"ప్రకృతిని కాపాడండి... ప్రాణాలను రక్షించండి." అవగాహనే రక్షణ, జాగ్రత్తే జీవితం అని సామాజిక విశ్లేషకులు.ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

## తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) లో చేరిన మాజీ మంత్రి బోడ జనార్ధన్

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అధ్యక్షురాలు కవిత



మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, మంచిర్యాల జిల్లాకు చెందిన బోడ జనార్ధన్ తన అనుచరులతో కలిసి గురువారం తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బోడ జనార్ధన్‌కు పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మాజీ మంత్రి బోడ జనార్ధన్ వంటి సీనియర్ నాయకుల సేవలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయనకు ఉన్న అనుభవం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. బోడ జనార్ధన్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత పరిపాలన చేసిన పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా టీఆర్ఎస్ ఎదుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎస్ఎంఎస్ యూనియన్ నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మంత్రి బోడ జనార్ధన్ చేరికతో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రక్షణ సేనకు మరింత బలం చేకూరుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా ఎస్సై భూమేష్‌కు ఘన సన్మానం



**జైపూర్ మే 28 ప్రజా జ్యోతి** బక్రీద్ పండుగ సందర్భంగా జైపూర్ మండల కేంద్రంలో ముస్లిం మత పెద్దలు, యువకులు కలిసి స్థానిక ఎస్సై భూమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. పండుగ వేళ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అందిస్తున్న సేవలను అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం అభినందనీయమన్నారు. ఎస్సై భూమేష్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని తెలిపారు. సమాజంలో సౌహార్ద వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌస్, రజ్వి, షారుక్, నజీర్, నిసర్ పాల్గొన్నారు.

## విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా "రవి కిరణ్ చారి"కి స్థానం



**మంచిర్యాల ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి** అఖిల భారతీయ విశ్వకర్మ మహా సభ రాష్ట్ర కమిటీలో మంచిర్యాల్ జిల్లా కేంద్రంలోని గౌతమీ నగర్‌కు చెందిన ప్రభుత్వ అటవీ శాఖలో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ పొందిన తుమోజు రవి కిరణ్ చారి"కి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కీలక బాధ్యతలు దక్కాయి. సంఘం రాష్ట్ర అధ్యక్షులు నొండ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో 69 మందితో కూడిన రాష్ట్ర కమిటీని అధికారికంగా ప్రకటించగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుమోజు రవికిరణ్ చారిని నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ చారి మాట్లాడుతూ రవి కిరణ్ చారి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ సహో ఉద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తూ, అందరి మన్ననలు పొందాడని, పదవి విరమణ పొందినా ,గత కొన్ని సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తూ మంచి పేరు సంపాదించారని, అందుకే ఈ కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రాధాన్యత కల్పిస్తూ ఈ సముచితమైన బాధ్యతను అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. విశ్వకర్మ సమాజానికి చెందిన వృత్తిదారులు, యువత, ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, జిల్లా, మండల, గ్రామస్థాయి, కమిటీలు ఏర్పాటు చేస్తామని, విశ్వకర్మ సమాజ ఐక్యతే తమ ప్రధాన లక్ష్యమని, అందరం కలిసికట్టుగా ఉంటేనే జాతి అభివృద్ధిసాధ్యమవుతుందని సంతోష్ పేర్కొన్నారు.

## సాంగ్వి గ్రామానికి షెడ్ మంజూరు

**మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారి చొరవ**



**కెరమెరి మే 28 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలోని స్వాంగి గ్రామ పంచాయతీ గ్రామం లో మాజి ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారి కృషితో మంజూరైన షెడ్ నిర్మాణానికి సాంగ్వి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ హనుమాన్ మందిరంలోని సాంగ్వి గ్రామంలో సర్పంచ్ కార్వెత విమలబాయి-బాపురావుఅధ్వర్యంలో భూమి పూజ చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ భజన కీర్తన, చేయడానికి ఎంత ఉపయోగపడదన్ని అన్నారు శ్రీ హనుమాన్ మందిరంలో ఎంతో అవసరమైన షెడ్ మంజూరు చేయించిన ఆత్రం సక్కు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు గ్రామ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయం అని సర్పంచ్ విమలబాయి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పటెల్ ,శ్రీదర్ గ్రామస్తులు పాల్గొన్నారుద

## ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు

**స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 28 ,( ప్రజాజ్యోతి )** జిల్లాలోని నిర్మల్, భైంసా పట్టణాలలో బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్ర శాంత వాతావర ణంలో ముగిశాయి. ఈ సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల, ఐపీఎస్ స్వయంగా ప్రార్థనా స్థలాలను సందర్శి స్తూ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు.నిర్మల్ పట్టణంలో ప్రార్థనలు ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ చిన్నారులని, ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ( అడ్మిన్) ఉపేందర్ రెడ్డి,నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, సాయి కుమార్, రవీందర్ నాయక్,గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, అజయ్,కిరణ్ ఆర్.ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్ ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

# కోల్ ఇండియాకంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి ఖర్చు

**ఉద్యోగులు, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం అత్యాధునిక వైద్య సదుపాయాలు**

**ఆర్కే-8 డిస్పెన్సరీలో నూతన ఫిజియోథెరపీ గది ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్ కే. వెంకటేశ్వర్లు**

**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):** ఉద్యోగులు అలాగే వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, ముఖ్యంగా వైద్య సదుపాయాల కల్పన విషయంలో సింగరేణి సంస్థ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు తెలిపారు. కోల్ ఇండియాతో పోలిస్తే ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ కోసం సింగరేణి సంస్థ నాలుగు రెట్లు అధికంగా ఖర్చు చేస్తోందన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా గురువారం సింగరేణి డైరెక్టర్ పీపీ కే. వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా పరిధిలోని ఆర్కే-8 డిస్పెన్సరీలో నూతనంగా నిర్మించిన ఫిజియోథెరపీ అదనపు గదిని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్‌తో కలిసిప్రారంభించారు. నూతన గదిలో అదనంగా ఏర్పాటు చేసిన బెడ్లతో పాటు ఆధునిక ఫిజియోథెరపీ యంత్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న సిబ్బందితో మాట్లాడి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. అక్కడే వివిధ రకాల నొప్పులు, ప్రమాదాల్లో గాయాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో ఫిజియోథెరపీ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి సేవలపై ఫీడ్‌బ్యాక్ సేకరించారు.ఏఈ సందర్భంగా చికిత్స పొందుతున్న సింగరేణి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఫిజియోథె రపీ సెంటర్లలో వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుండగా, ఆర్కే-8 డిస్పెన్సరీలో అత్యుత్తమ సేవలు ఉచితంగా అందుతు న్నాయని తెలిపారు. ఇక్కడ చికిత్స పొందడం ద్వారా మంచి ఫలితాలు రావడంతో పాటు వేల రూపాయల ఖర్చు ఆదా అవుతోందన్నారు.శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణిలోనే ఉత్తమ ఫిజియోథెరపీ కేంద్రంగా ఆర్కే-8 డిస్పెన్సరీ నిలుస్తోందన్నారు. ప్రస్తుతం చిన్న వయసులోనే నడుము నొప్పులు, కీళ్ల సమస్యలు అధికమవుతున్న తరుణంలో బయట రోజుకు వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు




ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ అత్యాధునిక యంత్రాలతో ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. సిబ్బంది ఎంతో ఓపికతో సేవలు అందించడం అభినందనీయమన్నారు. డైరెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని డిస్పెన్సరీలో ఏసీలు ఏర్పాటు చేయించాలని కోరారు. డైరెక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్కే-8 డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 40 వేల మందికి పైగా సేవలు పొందడం అభినందనీయ మన్నారు. ప్రకృతికి విరుద్ధంగా కష్టపడి పనిచేసే సింగరేణి ఉద్యోగులకు ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సంస్థ పెద్ద సంఖ్యలో సొంత ఆసుపత్రులు, డిస్పెన్సరీలు ఏర్పాటు చేసిందన్నారు. సంక్షేమం, ఆరోగ్యం విషయంలో సింగరేణి సంస్థ కోల్ ఇండియాతో పోలిస్తే నాలుగు రెట్లు అధికంగా ఖర్చు చేస్తోందని తెలిపారు. ఉద్యోగులకు సకల సదుపాయాలు కల్పిస్తున్న సింగరేణిని ప్రతి ఉద్యోగి తన బాధ్యతగా భావించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, ఎస్‌ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏజీఎం (ఈ అండ్ ఎం) రమణారావు, సీఎంఓ కిరణ్ రాజ్‌కుమార్, డీవై సీఎంఓలు మధుకుమార్, రమేష్‌బాబు, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కూర్మ రాజేందర్, ఆర్కే-5 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, వైద్యులు లోక్‌నాథ్ రెడ్డి, మురళి, శివకుమార్, డిస్పెన్సరీ ఉద్యోగులు,

# తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ కి ఘన సన్మానం

**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)**ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నూత నంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షు లు గోడం గణేష్ కి, రాష్ట్ర కమి టీ సభ్యులకు ఘన సన్మానం లభించింది. గురువారం కు మురం భీం కాలనీలో ఆత్మీ య సన్మాన కార్యక్రమం ఘ నంగా జరిగింది. ఈ సందర్భం గా కనక అభీమాన్ (ఎచ్ ఎం) నూతన అధ్యక్షులను, కమిటీ సభ్యులను శాలువాతో ఘనం గా సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కుంర శ్యామ్ రావు, శే షరావు, మనోజ్ తదితరులు పాల్గొని నాయకులను ఘనం గా సన్మానించారు.

**ఆదివాసి అస్తిత్వం కోసం నిరంతర పోరాటం**

ఈ కార్యక్రమాన్ని పురస్కరిం చుకుని కనక అభీమాన్,ఇతర ముఖ్య నాయకులు మాట్లా డుతూ గోడం గణేష్ నాయ కత్వంలో ఆదివాసులందరినీ సమన్వయం చేసుకుంటూ, ఆదివాసి హక్కులు, అస్తిత్వం కోసం నిరంతరం ఉద్యమిస్తు న్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గణేష్ నాయకత్వం లో



ఆదివాసి సమాజం మరి న్ని విజయాలు సాధించాలని, హక్కుల సాధనలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, ఆదివాసి నాయకు లు, అభిమానులు పెద్ద సం ఖ్యలో పాల్గొని నూతన కమి టీకి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

# నూతనంగా నిర్మించిన ఏడు రెస్ట్ హాల్స్‌కు ప్రారంభోత్సవం

**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా గురువారం ఐకే ఓసీ అండ్ ఐకే 1ఏ గనిలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే . వెంకటేశ్వర్లు పర్యటించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తో కలిసి ఐకే గ్రూప్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులు, సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది కోసం నూతనంగా నిర్మించిన ఏడు రెస్ట్ హాల్స్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం అక్కడే డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు, జీఎం మునిగంటి శ్రీనివాస్ మొక్కలను నాటారు.తర్వాత నూతనంగా నిర్మించిన మ్యాన్‌వే గదులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పీపీ కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శ్రీరాంపూర్‌లోనే కాకుండా సింగరేణిలో అత్యధిక లైఫ్ కలిగిన, మంచి ప్రొడక్టివ్ గ్రూప్‌గా ఐకే గ్రూప్ నిలుస్తోందన్నారు. ఐకే గ్రూప్‌లో ఉత్పత్తి అయ్యే బొగ్గు నాణ్యమైనదిగా ఉండటంతో తీయగానే అమ్ముడై సంస్థకు ఆదాయం వస్తోందన్నారు.గత ఏడాది ఉత్పత్తిలో వెనుకబడ్డామని, ఈసారి ఓపెన్‌కాస్ట్‌తో పాటు భూగర్భ గనుల్లో కూడా ఆశించిన స్థాయిలో ఉత్పత్తి సాధించాలని కోరారు. ఉత్పత్తి ఖర్చులు, నష్టాలు తగ్గించుకుంటూ గనులను సమర్థవంతంగా నడపాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సమయపాలన పాటిస్తూ, నిబద్ధతతో విధులు నిర్వహించి సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఐకే ఓసీ గత ఏడాది ప్రైవేట్ ఓబీ కాంట్రాక్టు కారణంగా ఆశించిన ఉత్పత్తి సాధించలేకపోయిందని, ఈసారి నూతన కాంట్రాక్టు త్వరలోనే ప్రారంభం కానుందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం



మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ఈసారి నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధించాలని ఆయన కోరారు.సింగరేణి లోనే ఎక్కువ కాలం కొనసాగనున్న భూగర్భ గనిగా ఐకే 1ఏ మరో 30 ఏళ్ల పాటు కొనసాగేందు కు అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఆరు ఎస్డీఎల్లు నడుస్తున్నాయని, మరో రెండు మూడు ఎస్డీఎల్లు పెంచుకుని రోజువారీ ఉత్పత్తిని మరింత పెంచే అవకాశ ముందని వివరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, ఐకే గ్రూప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ .వి . రెడ్డి, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం (వర్క్‌షాప్) రవీందర్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, ఐకే ఓసీ మేనేజర్ ఆపరేషన్ శంకర్, ఐకే 1ఏ మేనేజర్ ఆపరేషన్ కోటయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణ, ఐకే ఓసీ పిట్ సెక్రటరీ అగ్గు శ్రీకాంత్, ఐకే 1ఏ పిట్ సెక్రటరీ నవీన్ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ లక్కాకుల మహేష్, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం రీజియన్‌లో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి పర్యటన



**గనులు, సీహెచ్‌పీ సందర్శన అంతర్జాతీయ స్థాయి బహుమతులు సాధించిన రెస్క్యూ జట్టుకు అభినందన**



**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి):**సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి తన రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం రామగుండం రీజియన్‌లోని ఆర్జీ-1, ఆర్జీ-2 ఏరియాల్లో విస్తృతంగా పర్యటించారు. మధ్యాహ్నం రైలు మార్గం ద్వారా రామగుండం చేరుకున్న సీఎండీకి సంస్థ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఆర్జీ-2 ఏరియాలోని సీహెచ్‌పీని సందర్శించి బొగ్గు రవాణా, నాణ్యత ప్రమాణాల నిర్వహణపై అధికారులు, ఉద్యోగులతో సమీక్షను నిర్వహించారు. బొగ్గు నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రవాణా ప్రక్రియను మరింత వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. అక్కడే నిర్మాణంలో ఉన్న కొత్త సీహెచ్‌పీ బంకర్ పనులను కూడా సీఎండీ స్వయంగా పరిశీలించారు. బంకర్ సామర్థ్యం, అక్కడి నుంచి బొగ్గు రవాణా విధానం గురించి అధికారులు వివరించారు. నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదనంతరం ఆయన ఆర్జీ ఓసీ-3 గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. గని జీవితకాలం, ఉత్పత్తి ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు తదితర అంశాలపై డైరెక్టర్లు, ఏరియా జీఎం మరియు ఇతర అధికారులతో చర్చించారు. బొగ్గు ఉత్పత్తితో పాటు ఓవర్‌బర్డెన్ తొలగింపులో కూడా నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని సూచించారు.ఆ తర్వాత సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ, ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు సాధించిన రెస్క్యూ జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. రెస్క్యూ సిబ్బంది సేవలు సంస్థకు గర్వకారణమన్నారు.తదుపరి ఆయన రామగుండం-1 ఏరియాలోని జీడీకే-5 ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ సీఎండీకి వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్‌వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3 మరియు అడ్రియాలా ప్రాజెక్టుల జీఎంలు లలిత్ కుమార్, బండి వెంకటయ్య, మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు, జీఎం (రెస్క్యూ) శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈత రాక బావిలో మునిగి వ్యక్తి మృతి



**జన్నారం,మే28(ప్రజాజ్యోతి)** ఈత రాక బావిలో మునిగే వ్యక్తి మృతి చెందిన ఘటన జన్నారం మండలం చింత లపల్లె గ్రామంలో చోటుచే సుకుంది. ఎస్సై ఉదయ్ కిర ణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చింతలపల్లె గ్రామా నికి చెందిన ముదెల్ల మహేష్ (35) గురువారం తన స్నేహి తులతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలోకి స్నానా నికి వెళ్ళాడు.బావిలో దిగుతుండగా ఈత రాక బావి నీటిలో మునిగి చనిపోయాడు. మృతునికి ఇంకా వివాహం కాలేదు. మృతుని అన్న ముదేళ్ల శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

## కంది శ్రీనివాస్ రెడ్డి ఓ తుగ్లక్

**ప్రజానాయకునిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు నగేష్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 28 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి మతి భ్రమించి మాట్లా డు తున్నారని, ఆయన ఓ తుగ్లక్ గా మారాడు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్రాల నగేష్ ఆరోపించారు. ఆదిలా బాద్ ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పా ర్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కం ది శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యా ఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగేష్ అన్నారు. కం ది శ్రీనివాస్ రెడ్డి తుగ్లక్ లా మాట్లాడుతున్నారని విమ ర్శించారు. శిఖండి రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేయ డం మానుకోవాలని హితవు పలికారు.కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జోగు రామ న్న ఇద్దరూ ఒకే విధమైన రాజ కీయాలు చేస్తున్నారని పేర్కొ న్నారు. మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ముందే తెలుసుకుని కాంగ్రెస్-- బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.ఆదిలాబాద్ యువత కోసం నీ కంపెనీలు ఆదిలాబాద్ లో పెట్టి యువత కు ఉపాధి కల్పించాలి కానీ వీసాల దందా ఆరోపణలతో వార్తల్లో నిలిచిన నువ్వు, ఆధా రాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు.ఆ దిలాబాద్ పట్టణానికి టూరిస్ట్‌లా వచ్చి వెళ్లే నువ్వు, అభివృ ద్ధికి అడ్డు కట్టలా మారావని ప్రజలు భావిస్తున్నారని, నీ కాంగ్రెస్ మంత్రులే నిన్ను పూర్తిగా నమ్మడం లేదని, నీ పార్టీ నాయకులకే నీపై విశ్వాసం లేదంటే అదినీ వ్యక్తిత్వాన్ని చూ పిస్తోంది అని పేర్కొన్నారు.బీజేపీలో ఉన్నప్పుడు "నా చావు బీజేపీ తోనే" అన్న ను వ్వు, ఇప్పుడు పూర్తిగా భిన్నం గా మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనం అ న్నారు. మాట మారుస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూసినా ఆది లాబాద్ ప్రజలు అన్నీ గమ నిస్తున్నారని, ప్రజలు నిజా యితీగా పనిచేసే నాయకుడినే నమ్ముతారని, మాటలు మార్చే నాయకుల ను కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగు రవి,గంట జీవన్, దినేష్ మటోలియా, విలాస్, హనుమాన్లు. నరేష్ శ్రీకాంత్, సాయి, సతీష్, సూ ర్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీజేపీ కుమ్ముకు రాజ కీయాలకు పరాకాష్ట

**పినారాయ్ విజయన్ ఇంటిపై ఈడీ దాడులు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శ నాల మల్లేష్**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ బిజెపి కుమ్ముకు రాజకీయాలకు పరాకాష్ట. కేరళ సీఎం పినరాయ్ విజయన్ ఇంటిపై ఈడి దాడులు అని సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శ నాల మల్లేష్ ఆరోపించారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి, పా ర్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పదేండ్ల పాటు కేరళం రాష్ట్రాని కి ముఖ్యమంత్రిగా పనీ చేసి న పునరాయ్ విజయన్ అద్దె ఇంటి పై ఆయన బంధు వుల ఇండ్లపై ఈడీ దాడులు చేయ డాన్ని సిపిఎం పార్టీ ఆదిలాబా ద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండి స్తూ స్థానిక బస్టాండ్ ఎదుట జాతీయ రహదారి పై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభు త్వం, బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుమ్ముక్కు రాజకీయాలకు ప రాకాష్ట నే విజయన్ పై ఈడీ దాడులు అన్నారు. పదేళ్లుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన విజయన్ అద్దె ఇంట్లో నివాసం ఉంటు న్నారు. ఇదే అయనని జాయితికి నిలువుటద్దంగాని లుస్తుందన్నారు. ప్రతిపక్షాలనుప్రశ్నించే గొంతులను నొక్కయ దానికి కేంద్ర దర్యాప్తు సంస్థ ల్ని బీజేపీ దుర్వినియోగం చేస్తుంటే కాంగ్రెస్ వంత పాడు



తున్నారని విమర్శించారు. విజయన్ పరిపాలనలో కేరళం పేదరికాన్ని , నిర్మూలించం ది అన్నారు. అవినీతి లేని రాష్ట్రం గా తీర్చి దిద్దిన నిజాయితీ గల వ్యక్తిని పట్టుకొని అవి నీతి పరు డిగా ముద్రవేయ పూనుకోవడం బీజేపీ ఎత్తు గడ అన్నారు .అవినీతి పరు లను బీజేపీ లో చేర్చుకుని పునీతు లను చేస్తున్న బీజేపీ అవినీతి పై మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. కాంగ్రెస్ బీజేపీ కుమ్ముక్కు రాజకీయా లను దేశ ప్రజలు అర్థం చేసు కుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కా ర్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవలు , అన్నమొల్ల కిరణ్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి జిల్లా కమిటీ సభ్యు లు ఆర్ .సురేందర్ , ఆర్, మంజుల, బొజ్జ ఆశన్న , నెల్ల స్వామి నాయకులు రాములు కే ఆశ న్న , గంగారాం తదితరులు పాల్గొన్నారు

# నేరడిగొండ మార్కెట్ యార్డ్‌లో పేరుకుపోయిన మొక్కజొన్న,జొన్న నిల్వలు

## --స్థలం చాలక రోడ్లపైనే నిలిచిన వాహనాలు





**నేరడిగొండ మే 28( ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో లారీల కొరత కారణంగా మొక్కజొన్న, జొన్నల రవాణా (లిఫ్టింగ్) పూర్తిగా నిలిచిపోయింది. దీంతో కొనుగోలు చేసిన కోట్లాది రూపాయల విలువైన ధాన్యం బస్తాలు యార్డ్‌లోనే మగ్గిపోతున్నాయి. గత కొన్ని రోజులుగా లారీలు రాకపోవడంతో మార్కెట్ యార్డ్ మొత్తం నిల్వలతో నిండిపోయింది. లోపల అసలు స్థలం లేకపోవడంతో, పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతుల వాహనాలు మార్కెట్ వెలుపల రోడ్లపైనే వానలు నిలిచిపోయాయి.

**పేరుకుపోయిన నిల్వలు.. లెక్కలు ఇవే:**

మార్కెట్ యార్డ్‌లోకి వస్తున్న పంటల కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ, వాటిని తరలించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్ యార్డ్ రికార్డుల ప్రకారం: జొన్నల పరిస్థితి: మొత్తం 21,103 క్వింటాళ్ల జొన్న పంట మార్కెట్‌కు రాగా, రైతులకు గోనె సంచులు అందించి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశారు. కానీ, లారీలు రాకపోవడంతో ఈ నిల్వలన్నీ యార్డ్‌లోనే ఉండిపోయాయి. మొక్కజొన్నల పరిస్థితి: ఇప్పటివరకు 49,390 మొక్కజొన్న సంచులు మార్కెట్‌కు వచ్చింది. ఇందులో కేవలం 30,400 సంచులు మాత్రమే రవాణా (లిఫ్టింగ్) చేశారు. మిగిలిన 18,972 బస్తాల మొక్కజొన్న ప్రస్తుతం మార్కెట్ యార్డ్‌లోనే ఎండకు ఎండుతూ, వానకు నానుతూ ఉంది. యార్డులో గత మూడు నెలలుగా సుమారు 6,000 క్వింటాళ్ల మొక్కజొన్న, నెల రోజులుగా 10,000 క్వింటాళ్ల జొన్న నిల్వలు అలాగే పేరుకుపోయి ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వర్షం గండం.. అన్నదాతల ఆందోళన:**

ఆకాశం మేఘావృతమై, వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తుండటంతో రైతులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ఒకవేళ అకాల వర్షం కురిస్తే, మార్కెట్ యార్డ్‌లో ఉన్న వేలాది బస్తాల ధాన్యం తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉంది. తడిస్తే గిట్టుబాటు ధర దక్కదని, చేతికొచ్చిన పంట చేజారిపోతుందని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**ప్రభుత్వ చర్యలు శూన్యం:**

మార్కెట్ యార్డ్‌లో ఇంత జరుగుతున్నా, ధాన్యం తరలింపుపై ప్రభు త్వం గానీ, సంబంధిత శాఖ అధికారులు గానీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తక్షణమే లారీలను ఏర్పాటు చేసి, పేరుకుపోయిన మొక్కజొన్న, జొ న్న నిల్వలను తరలించాలని, మార్కెట్ బయట వేచి ఉన్న వాహనా లను లోపలికి అనుమతించి తమ సమస్యను పరిష్కరించాలని నేరడిగొండ మండల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## కార్యదర్శి శంకర్ కి ఘన సన్మానం



**బజార్హత్నూర్ మే 28,(ప్రజా జ్యోతి)** బజార్ హత్నూర్ మండ లంలోని భోసర గ్రామంలో విధులు నిర్వహించిన గ్రామ కార్యదర్శి శంకర్ గారికి బదిలీ కావడంతో గురువారం గ్రామ సర్పంచ్ సుభాష్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేసిన శంకర్ సేవలను ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు కొనియాడారు. ఇదే గ్రామంలో పుట్టి పెరిగి, అదే గ్రామానికి సేవలు అందించిన శంకర్ అభినందిస్తూ సర్పంచ్ సుభాస్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుభాష్ మాట్లాడుతూ, శంకర్ గ్రామానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి. ప్రజల కోసం ఆయన చూపిన నిబద్ధత అందరికీ ఆదర్శం. కొత్త బాధ్యతల్లో కూడా ఇలాగే ప్రజాసేవ చేస్తూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి” అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా మధుకర్, అంగన్వాడి టీచర్, సర్పంచ్ సుభాష్ ,వార్డ్ నెంబర్స్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జ పటేల్ ని కలిసిన మండల పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్



**ఖానాపూర్ మే 28 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్ ని ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ ఖానాపూర్ మండలంలో పార్టీ ప్రతిష్టతకు కార్యకర్తలారా ఐక్యతకు పాటుపడాలని ఎమ్మెల్యే అన్నారు శాలువతో సత్కరించి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు

# అదిలాబాద్ కోఆప్షన్ ఎన్నిక లు వాయిదా

ప్రజాస్వామ్య విలువలు కాపా డేందుకే వాయిదా ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనూష

అదిలాబాద్ బీజేపీ నాయకు లు డబ్బుతో ప్రజా స్వామ్యా న్ని కూని చేద్దాం అనుకుంటు న్నారు

డీసీసీ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, మే 28 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికను మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష - సతీష్ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించి న పత్రిక సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికలలో అప్ర జాస్వామి కంగా వ్యవహారిస్తూ డబ్బులతో మున్సిపల్ కౌన్సిలర్‌లను కొని రాజకీయాలు చేయాలి అని బీజేపీ నాయకులు అనుకున్నారని, ఆదిలాబా ద్ మున్సిపాలిటీ అభివృద్ధి దృష్టి లో ఉంచుకుని ఈ ఎన్ని కను వాయిదా చేయడం జరి గిందని, ఆదిలాబాద్ బీజేపీ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్ అభివృద్ధి కి చేసింది ఏమి లేదని, ఆదిలాబాద్ కు సిమెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తా నని నమ్మించి ఉన్న సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్మే సి సీసీఐ ఫ్యాక్టరీ నేలమట్టం చేసేసారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర ప్రకటించడం మాత్రమే చేస్తోందని, రైతుల దగ్గర ధాన్యం కొనుగోలుచేయట్లేదు అని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా కు ఎంత భారమయినా రైతుల వద్ద జొన్నలు కొను గోలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో రైతులకు సహక రించకపోయినా జిల్లాలోని బి జెపి నాయకులు రైతుల వద్ద కు వెళ్లి మొసలి కన్నీరు కారు స్తున్నారు అని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యన తోపాటు ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబాద్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, బోథ్ వ్యవ సా య మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సం తోష్, జైనథ్ పిఏసిఎస్ చైర్మ న్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతి నిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖి జర్ పాషా, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు లు మాధవ్ పటేల్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు గౌలి సంజీవ్, ఆదిలాబాద్ మున్సి పల్ కౌన్సిలర్‌లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లాలో ఘనంగా బక్రీద్ పండుగ

ఈద్గాలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గట్టి పోలీసు బందోబస్తు

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు





**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)** మరి అదిలాబాద్ జిల్లాలో గురువారం అత్యంత వైభవంగా బక్రీద్ పండుగను ఘ నంగా జరుపుకున్నారు. ము స్లిం సోదరులు తెల్లవారు జామునే లేచి శుభ్రమై కొత్త బట్టలు వేసుకుని ఈద్గా మైదానానికి వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. మత పెద్ద, ఇమాంలు వారితో ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. అనంతరం ఒకరినొకరు కౌగిలించు కుంటూ అలైబలైచేసుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ఈ ద్గాలవద్దకు వెళ్లి ముస్లిం సోద రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్ తంగా ఈ బక్రీద్ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తుతో పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకో కుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టారు. స్థానిక గ్రా మపంచాయతీ, మున్సిపాలి టీలలో సంబందిత అధికారు ఈ బక్రీద్ పండుగ సంద ర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

త్యాగానికి, భక్తి శ్రద్ధలకు ప్రతీ కగా నిలిచే బక్రీద్ (ఈద్- ఉల్- అజ్హా) పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులందరికీ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దైవ ప్రేమ, త్యా గనిరతి, కరుణ, మానవతా విలువలను చాటిచెప్పే గొప్ప పండుగ బక్రీద్ అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ పండుగ ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని కోరుతూ, జగమం తాశాంతి, కరుణ, సోదరా భావంతో నిండిపోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

## రైతుకు నష్టం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్



**ఖానాపూర్ మే 28 (ప్రజా జ్యోతి )** ఆరుగాలం కష్టం పండించిన పంటను కొనే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని రైతు కోసం బిజెపి భరోసా యాత్ర సందర్భంగా పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు ఈ సందర్భంగా చేపట్టిన యాత్రలో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులను పట్టించుకోని ప్రభుత్వం గత బి ఆర్ స్ ప్రభుత్వం 9 సంవత్సరాల ప్రభుత్వాన్ని పడగొట్టిందని ఇదే తరహాలో కాంగ్రెస్ అధికార ప్రభుత్వం చేస్తానని ఆరోపించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్‌తో పాటు బిజెపి శాసనసభ ప్రతిపక్ష నేత మహేశ్వర్ రెడ్డితో పాటు స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో యువకుని ఆత్మహత్య



**లక్షెట్టిపేట మే 28(ప్రజాజ్యోతి)** మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి అజయ్ (19) సంవత్సరాల యువకుడు కిడ్నీ సమస్యను భరించలేక అనారోగ్యంతో పంటకు కొట్టే పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ నిన్న రాత్రి చనిపోయాడు. మృతుడు గత తొమ్మిది నెలల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చూపించి మందులు వాడినా నయం కాలేదు. ఈనెల 26న కిడ్నీ సమస్య వల్ల మళ్ళీ నొప్పి రావడంతో ఆ నొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంటకు కొట్టే పురుల మందు తాగాడు. వెంటనే తన బాబాయి అయిన లింగంపల్లి వెంకటేష్ కు విషయం చెప్పగా తాను మృతుని అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో నస్పూర్ గ్రామంలో ఉన్న మృతుని తల్లికి ఫోన్ చేసి చెప్పగా వాళ్ళందరూ కలిసి చికిత్స నిమిత్తం లక్షట్ పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించాలన్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో మంచిర్యాల నుండి కరీంనగర్ ఆస్పత్రికి, అక్కడి నుండి హైదరాబాద్ యశోద ఆసుపత్రి తరలించగా అక్కడ వైద్యుడు పరీక్షించి నిన్న రాత్రి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదు మృతుని తండ్రి గత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయాడు. మృతుడు అజయ్ తల్లి లింగంపల్లి సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ గోపతి సురేష్ తెలిపారు.

# బీజేపీ భరోసా" బస్సు యాత్ర

వడ్లు కొనకుండా కేంద్రంపై నిందలా? : బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ల్లాల దగ్గరికి వెళ్తే సీఎంకు రైతుల బాధ తెలుస్తది..

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

రైతులకు భరోసా ఇవ్వడానికే మేము యాత్ర చేస్తున్నాం...

రైతులకు భరోసా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉంది..

**మామడ మే 29 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ బీజేపీ శాసనసభా పక్ష బీజేఎల్పీ నేతగా మరియు బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అలస్యం, కరెంటు కోతలు, రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ, "రైతు గోస – బీజేపీ భరోసా" బస్సు యాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. రైతు గోస – బీజేపీ భరోసా యాత్రలో భాగంగా నిర్మల్ జిల్లాలోని మామడ, పొన్కల్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం వడ్ల కొనుగోలును గాలికి వదిలేసి కేంద్రాన్ని బద్నాం చేస్తోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రైతు గోస బీజేపీ భరోసా' యాత్ర గురువారం నిర్మల్ జిల్లాలోని కడెం,ఖానాపూర్, మామడ , పొన్కల్ , సొన్, దిల్వార్పూర్, సారంగాపూర్ గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రల వద్ద రైతులతో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 80 శాతం వరకు ధాన్యం కొనుగోళ్లు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని, ఆయన వడ్ల కల్లాలను వస్తే వాస్తవమేంటో తెలుస్తుందని అన్నారు. తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడంలో గత బీఆర్ఎస్.. ఇప్పటి కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకే విధంగా ప్రవర్తిస్తున్నాయని బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఆరోపించారు. ధాన్యం కొనుగోలు, రవాణా ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని పేర్కొంటూ.. అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ యార్డులు, రైతుల పొలాల్లో మక్కలు, వడ్ల రాశులు పేరుకుపోతున్నా ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా కొనుగోళ్లు జరిగేలావడ్ల కొనుగోళ్లకు అవసరమైన సంచులు, నిధులు, కమీషన్ అన్నీ కేంద్రమే అందిస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాటేపల్లి



వెంకటరమణారెడ్డి, పైడి రాకేశ్రెడ్డి, పవర్ రామారావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ నేతలు బసవ లక్ష్మీనర్సయ్య, నిర్మల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి బి.రాజు ముదిరాజు, జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనే దాకా వెంటపడుతం..**

రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనేవరకు వెంటపడుతామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. నిర్మల్ జిల్లా మామడ, పొన్కల్ ధాన్యం కొనుగోలు కేంద్రం, వ్యవసాయ మార్కెట్ను బీజేపీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ యాత్ర ఎక్కడ ఉంటే అక్కడికి లారీలు పంపి ధాన్యం తరలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్, మండల నాయకులు , పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండల కేంద్రంలోని ఓ రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 50 రోజులు గడిచినా ధాన్యం కొనుగోలు చేయడం లేదని కంటతడి పెట్టాడు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు చట్టం పై అవగాహన లేకపోవడం దురదృష్టకరం

నలుగురు మున్సిపల్ కో ఆప్ష న్ సభ్యుల ఎన్నిక పూర్తి

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 28 (ప్రజా జ్యోతి)** మునిసిపల్ కోఆప్షన్ సభ్యు ల ఎన్నికల విషయంలో అది లాబాద్ మున్సిపల్ చైర్ పర్స న్ సభను వాయిదా వేయడం మునిప్సల్ కమిషనర్ కు చట్టంపై అవగాహన లేకపోవడం దురదృష్టకరమనిఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక సందర్భంగా చైర్మన్ సభను వాయిదా వేస్తూ ప్రకటించి వెళ్లిపోయారని దానికి మున్సిపల్ కమిషనర్ వత్తాసు పలకడం శోచనీయమని అన్నారు. మున్సిపల్ చట్టం పట్ల వారికి ఏమాత్రం అవగాహన లేదని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ సభ నుండి వెళ్లిపోయినప్పటికీ మెజారిటీ సభ్యులు మరో అభ్యర్థిని ఎన్నుకొని కోఆప్షన్ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలని చట్టంలో ఉందని ఈ చట్టం ప్రకారమే బిజెపికి చెందిన సీనియర్ కౌన్సిలర్ ధోని జ్యోతిని



ఎన్నుకొని బిజెపికి చెందిన నలుగురు కోఅప్షన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఎంపీ పేర్కొన్నారు.కోఅప్షన్ సభ్యుల ఎన్నికల కా ర్యక్రమం లో ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి మెజారిటీ మునిసిపల్ కౌన్సి లర్ లతో కలిసి తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించుకోవడం జరిగిందని, అవగాహన రహితంగా మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికార యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరించ డం సరైంది కాదని ఆయన అన్నారు.

## వివాహ వార్షికోత్సవానికి కృష్ణుని ప్రతిమను అందించిన మండల నాయకులు



**లక్ష్మణ చాంద, మే 28 (ప్రజా జ్యోతి)** కుచాడి శ్రీహరి రావు కూచాడి శ్రీదేవిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం రోజున కాంగ్రెస్ మండల నాయకులు వారి గృహానికి వెళ్లి శ్రీహరి రావు, శ్రీదేవి లకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారిద్దరికీ కృష్ణుని ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఈటల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, నాగేష్, రవి, రజని, కిరణ్ ఠాకూర్, సాయి తదితరులు ఉన్నారు.

## మతసామరస్యానికి వేదికగా మారిన బక్రీద్ పండుగ



**సోనాల, మే 28 ( ప్రజాజ్యోతి ) :** సోనాల మండల కేంద్రంలో బక్రీద్ పండుగను వైభవంగా నిర్వహించారు. ముస్లిం సోదరులకు సోనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమూద్ మాట్లాడుతూ, ముస్లిమ్స్ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, త్యాగనిరతితో జరుపుకునే పండుగ బక్రీద్ అని ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం చివరి నెల అయిన 'జిల్ హజ్ ' పదవ రోజున, ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు గాజుల పోతన్న, కసిరి పోతన్న రామాయి రాము, అమృత్ పాటిల్, బాశెట్టి సుదర్శన్, శ్రీనివాస్, మహమూద్ పాల్గొన్నారు.

## బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లకు సన్మానం



**సోనాల, మే 28 ( ప్రజాజ్యోతి ):** నూతనంగా ఎన్నికైన బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా కార్యదర్శి చౌహాన్ హరి సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో ప్రతి కార్యకర్త కు గుర్తింపు వస్తుందని, పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోనాల మండల సీనియర్ నాయకులు బాశెట్టి .సుదర్శన్, భోజరాజు, బోరిగెపు రాజారాం ,తదితరు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆకలి నిర్మూలన దినోత్సవ అవగాహన

**హాజరైన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందం**





**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)** మే28 ప్రపంచ ఆకలి నిర్మూల న దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం కేబి కాంప్లెక్స్ మైదానంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమగ్ర గిరిజన అ భివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోషక విలువలు అధికంగా కలిగి న మహోవా లడ్డూలు, అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం పివో మాట్లాడుతూ ఆరో గ్యకరమైన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకో వాలని సూచించారు. రోజుకు కనీసం 400 గ్రాముల మేర ఆకుకూరలు, పండ్లు, పోషకాహా రం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలి పారు. తిండి, నిద్ర, వ్యాయామం, క్రీడలు ప్రతి మనిషి జీవి తంలో అత్యంత ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. చిన్న పిల్లలకు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికీ సమతుల్యమైన పోషకాహారం అందేలా చూడా ల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. విటమిన్లు, ఖనిజ లవణాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. అలాగే సమాజ అభివృద్ధిలో వ్యవస్థ, విద్య, వైద్యం, హక్కులు, మౌలిక వసతులు, మార్కెటింగ్ వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రతి ఒక్క రూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు ఐ. టీ. డీ.ఏ కార్యాలయ సిబ్బందితో కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ముఖ్యఅతిథి మంద మకరందు ఉత్సాహంగా బ్యాటింగ్ చేసి అందరినీ ఆ కట్టుకున్నారు అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమానికి కార్యాలయం నుండి సైకిల్ పై ప్రయాణించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోథ్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎంపీ సోయం బాపూ రావు బక్రీద్ శుభాకాంక్షలు



**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)** బక్రీ ద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షుడు సోయం బాపూరావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. త్యాగానికి, లౌకికత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను బోథ్ నియోజకవర్గ ప్రజ లందరూ భక్తి శ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయంబాపూ రావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు తన హృదయ పూర్వక బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలియజే శారు. బక్రీద్ పండుగ దైవప్రవక్త ఇబ్రహీం చూపిన అసమాన త్యాగనిరతిని, దైవభ క్తిని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. స్వా ర్థాన్ని వీడి, తోటి మానవుల పట్ల కరుణ, దయ కలిగి ఉండటమే ఈ పండుగ ఇచ్చే గొప్ప సందేశమని ఆయన అన్నారు.

## బాల్యం నుంచే పిల్లలకు ట్రాఫి క్ నిబంధనల పై అవగాహన

**ఎంవిఐ విద్యాధర్ రెడ్డి**






**ఆదిలాబాద్ బ్యూరో,మే 28, (ప్రజా జ్యోతి)** బాల్యం నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించా లనే ఉద్దే శంతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు, రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక చావర అకాడమీ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా పాఠశాల ఆవర ణలో ఏర్పాటు చేసిన "ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్"ను సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్న విద్యార్థులు గత రెండు రోజులుగా సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ విద్యాధర రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో పె రుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలను అలవరుచుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాధాన్యత, జీబ్రా క్రాసింగ్ వినియోగం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వంటి ప్రాథమిక అంశాలను విద్యార్థులు ప్రాక్టికల్‌గా తెలు సుకునేందు కు ఈ ట్రాఫిక్ అవే ర్నెస్ పార్క్ ఎంతో ఉపయోగ కరంగా ఉందని తెలిపారు. విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ఉప్పుల తిరుపతి మాట్లాడుతూ పుస్తక పరమైన జ్ఞానంతో పాటు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని అన్నారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భన కార్యక్రమంలో చావర అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, రవాణా శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## రైతుల సౌకర్యార్థం రెండు కొత్త టోకెన్ కేంద్రాలు

**ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)** మార్కెట్ కు వచ్చే రైతులకు టోకెన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూ సేందుకు, ఆదిలాబాద్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మ న్ శ్రీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గురువారం రెండు నూతన టోకెన్ సెంటర్లు ప్రారంభించారు. ఈ కొత్త కేంద్రాల ఏర్పాటు వల్ల టోకెన్ల పంపిణీ ప్రక్రియ యథావిధిగా, సజావుగా కొనసాగింది. రద్దీ కారణంగా మా ర్కెట్ కు వచ్చిన రైతులు ఎవరూ నిరాశగా వెను తిరగ కుం డా, అందరూ సులభంగా టోకె న్లు తీసుకుని వెళ్లారు. రైతుల శ్రేయస్సు కోసం సకాలంలో స్పందించి అదనపు టోకెన్ కేంద్రాలను ఏర్పాటు చేసిన చైర్మ న్ శ్రీకాంత్ రెడ్డి చర్య పట్ల రై తులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు.

## సంస్థ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

**తాండూరు మే 28 (ప్రజా జ్యోతి)** తాండూర్ గ్రామంలోని సంస్థ వారి ఆధ్వర్యంలో గురువారం రోజున బక్రీద్ పండుగ సందర్భంగా 200 మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హీూ సమస్త సభ్యులు ఎండి దావూద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగ రోజున

## పురుగుల మందు తాగి మహిళ మృతి.



**లక్షెట్టిపేట మే 28 (ప్రజా జ్యోతి).**లక్షట్ పేట మున్సి పాలిటీ పరిధి లోని ఇటిక్యాల కు చెం దిన మేడి దేవమ్మ అనే 50 సంవత్సరాల మహి ళ బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. మృతురా లి భర్త మేడి బుచ్చయ్య కు రెండు సంవత్సరాల క్రితం పక్షవాతం రాగా అతను మంచానికి పరిమితమయ్యాడు. అతనిని ఆసుపత్రిలో చూపించి మందులు వాడిన నయం కాకపో వడంతో మృతురాలు మానసికంగా కృంగిపోయింది. బుధవారం రాత్రి మనస్థాపంతో పురుగుల మందు తాగి కుటుంబ సభ్యులకు చెప్పగా వారు లక్షెట్టిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగ చికిత్స పొందుతూ చనిపోయింది. మృతురాలికి భర్త, ఇద్దరు కొడుకులు, ఒక కూతు రు ఉన్నారు. పెద్ద కుమారుడు మేడి సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## పార్క్ చేసిన వాహనాల నుంచి వస్తువుల మాయం

**అదిలాబాద్ :** హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు కునుకులేకుండా చేస్తున్న ఒక భారీ అంతర్రాష్ట్ర ముఠా ఆగడాలను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అడ్డుకున్నారు. పక్కా ప్లానింగ్‌తో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భారీ వాణిజ్య వాహనాలను మాయం చేస్తున్న ఈ ముఠా నెట్‌వర్క్ హర్యానా నుంచి మహారాష్ట్ర వరకు విస్తరించి ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు కీలక నిందితులు చిక్కారు. మావల బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు సాధారణంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో తెల్లటి టయోటా ఎటియోస్ కారు అనుమానా స్పదంగా కనిపించింది. పోలీసులను చూడగానే ఆ కారులో ఉన్న వారు పరారయ్యేందుకు ప్రయత్నించారు. అయితే అప్రమత్తమైన పోలీస్ బృందం వారిని వెంబడించి ముగ్గురును అదుపులోకితీసుకున్నారు. వారిని విచారిస్తే దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ వాహనాల చోరీల వెనుక ఉన్న అసలు రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన నిందితులు అంతరాష్ట్ర నేరాల్లో ఆరితేరిన వారు. హర్యానాకు చెందిన సలీం వృత్తిరీత్యా ట్రక్ డ్రైవర్. హైవేలపై వాహనాల కదలికలపై ఇతనికి పూర్తి అవగాహన ఉంది. రెండో వ్యక్తి నఫీస్ ఖాన్. హర్యానాలోని మేవాత్ జిల్లాకు చెందిన ఇతను కూడా ట్రక్ డ్రైవరే. భారీ వాహనాలను సులువుగా నడపడంలో దిట్ట. ఇంతియాజ్ మూడోవాడు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన మెకానికక్. వాహనాల లాక్ సిస్టమ్‌ను వైరింగ్‌ను నిమి?ల్లో ఛేదించడం ఇతని స్పెషాలిటీ. వీరితోపాటు మరో ఏడుగురు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు వారిపై కేసులు పెట్టారు. తమ వద్ద ఉన్న టయోటా కారులో వివిధ రాష్ట్రాల హైవేలపై తిరుగుతూ పెట్రోల్ బంకులు, లేదా నిర్మానుష్య ప్రాంతాల్లో పార్క్ చేసిన ఐషర్, టిప్పర్ వంటి భారీ వాహనాలను లక్ష్యంగా చేసుకుంటారు. మెకానిక్ సహాయంతో వాహనం తలుపు గ్లాస్ పగులగొట్టి స్టీరింగ్ లాంగ్ విరగ్గొడతారు. ఇగ్నిషన్ వైరింగ్‌ను కట్ చేసి డైరెక్ట్ కనెక్షన్ ద్వారా వాహనాన్ని స్టార్ట్ చేస్తారు. దొంగలించిన వాహనాన్ని వెంటనే మహారాష్ట్ర లేదా గుజరాత్ రాష్ట్రాలకు తరలిస్తారు. దొంగలించిన వాహనాన్ని కేవలం గంటల వ్యవధిలోనే విడిభాగాలుగా విడగొట్టేస్తారు. ఆ భాగాలను విడివిడిగా అమ్మేస్తారు. ఆనవాళ్లు దొరక్కుండా చేస్తారు. నిందితుల నుంచి ప్రస్తుతం టయోటా కారుతోపాటు మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

## శంషాబాద్ పేరు మార్చాలి

**హైదరాబాద్ :** దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన కృషిని.. ఆయన తీసుకువచ్చిన పథకాలను.. ప్రజలు, నాయకులు గుర్తు చేసుకుంటున్నారు. తెలంగాణలో పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ సీనియర్ నేత, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు .. కీలక డిమాండ్ చేశారు. హైదరాబాద్ శంషాబాద్‌లో ఉన్న రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు నందమూరి తారకరామారావు పేరును పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని వసంత్ నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే.. కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల్లోకి వచ్చిందే ఎన్టీఆర్ స్ఫూర్తితో అని వెల్లడించారు. తనకు ఓటు హక్కు వచ్చిన తర్వాత తొలి ఓటును టీడీపీకే వేశానని.. అందుకు కారణం ఎన్టీఆరేనని గుర్తు చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న సమయంలో చేసిన అరాచకాలను తట్టుకోలేక ఎన్టీఆర్.. టీడీపీని ఏర్పాటు చేసి.. కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పటేల్, పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేశారని.. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసుకువచ్చి.. పేదల ఆకలి తీర్చారని వెల్లడించారు.

# అంతర్రాష్ట్ర భారీ వాహనాల దొంగల ముఠా అరెస్ట్

పదిమందిపై కేసు, ముగ్గురు నిందితులు అరెస్ట్ సిసిటివి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ

తెలంగాణ, మహారాష్ట్ర, గుజ రాత్ రాష్ట్రాల్లో భారీ వాహ నాల చోరీలకు పాల్పడిన ముఠా

ఒక్కరోజులో భారీ వాహనాన్ని సైతం విడిభాగాలుగా విడగొ ట్టి మాయం చేస్తున్న కేటుగాళ్లు

దొంగతనాలకు ఉపయోగించి న టయోటా ఎటియోస్ కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






**ఆదిలాబాద్ బ్యూరో, మే 28, (ప్రజా జ్యోతి)** హైవేలపై నిర్మానుష్య ప్రదేశాలలో పార్క్ చేసిన భారీ వాణి జ్య వాహనాలను లక్ష్యంగా చేసుకొని అంతర్రాష్ట్ర స్థాయి లో చోరీలకు పాల్పడుతున్న ఒక భారీ వాహనాల దొంగల ముఠాను మావల పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గురువారం ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. సలీం, తండ్రి సెహిద్, వయ స్సు 36 సంవత్సరాలు, ట్రక్ డ్రైవర్, పల్వాల్ జిల్లా, హ ర్యానా రాష్ట్రం.నఫీస్ ఖాన్, తండ్రి ఝుద్మాల్, వయస్సు 37 సంవత్సరాలు, ట్రక్ డ్రైవర్, మేవాత్ జిల్లా, హర్యానా రాష్ట్రం. ఇంతాజ్ హుస్సేన్ ఏ ఇంతియాజ్, తండ్రి ఖుర్షీద్, వ యస్సు 28 సంవత్సరాలు, మెకానిక్, భరత్‌పూర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.తో పాటుగా మరో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ముఠా తెల్లటి టయోటా ఎటియోస్ కారులో వివిధ రాష్ట్రా ల్లో సంచరిస్తూ, హైవేలు, పెట్రోల్ బంకుల వద్ద పార్క్ చేసి న భారీ వాహనాలను గుర్తించి వాటి తలుపుల గ్లాస్ పగుల గొట్టి, స్టీరింగ్ లాక్ విరగదీసి, ఇగ్నిషన్ వైరింగ్ కట్ చేసి వాహనాలను దొంగిలించేవారని తెలిపారు.ఈ ముఠా ఐషర్, టిప్పర్ వంటి భారీ వాహనాలను దొంగిలించి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు తరలించి విక్రయించినట్లు దర్యాప్తు లో వెల్లడైందన్నారు. దొంగిలిం చిన వాహనాలను ఈ రాష్ట్రాలకు తరలించి వాహనాన్ని ఒక్కరోజులో పూర్తిగా విడి భా గాలుగా విడగొట్టి ఒక్కొక్క భాగాన్ని అమ్ముకొని సొమ్ము చే సుకున్నట్లుగా వివరించారు.

### వీరిపై గతంలో నమోదైన కేసులు

మావల పోలీస్ స్టేషన్ లో క్రైం నెం.325/2026,గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో క్రైం నెం .113/2026, శంషాబాద్ పో లీస్ స్టేషన్ లో క్రైం నెం .90/ 2026, గత రాత్రి మావల బై పాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు ప్రయాణిస్తున్న టయోటా ఎ టియోస్ కారును పోలీసులు అనుమానంతో ఆపగా పరార య్యేందుకు ప్రయత్నించారు. వెంటనే వెంబడించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీ సుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి టయోటా ఎటియోస్ కారు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. అరెస్టు చేసిన నిందితు లను కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తర లించినట్లు తెలిపారు. పరారీ లో ఉన్న మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గా లింపు కొనసాగుతున్నట్లు పే ర్కొన్నారు. ఈ కేసును ఛేదిం చడంలో కీలకంగా పనిచేసిన సైబర్ సెల్, సాంకేతిక బృం దం, ఆదిలాబాద్ రూరల్, మావల పోలీస్ స్టేషన్, సిసిఎస్, సిబ్బంది, మధ్యప్రదేశ్ పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సిఐ బి డి ప్రేమ్ కుమార్, డబ్ల్యూ పిఎస్ ఇన్స్పెక్టర్ కె ఫణి దర్, రూరల్ ఎస్సై వి విష్ణువ ర్ధన్, ఎస్ఐ శ్రీకాంత్, ఐటి కోర్ ఆర్ఎస్ఐ గోపి కృష్ణ,1 టౌన్ పీసీ నరేష్, సైబర్ సెల్ పీసీ త్రి శూల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌పై కామెంట్స్.. బీజేపీ ఫైర్

**హైదరాబాద్ :** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన కేసుల విషయంలోలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సంఘీభావ సమావేశం ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. నాగేశ్వర్‌కు మద్దతు తెలపాల్సిన వేదికపై, కొందరు వక్తలు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యంగా వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ రంగు పులుముకుంది. అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛను అణచివేస్తున్నారంటూ మొదలైన ఈ చర్చ, కొద్దిసేపటికే దారి తప్పింది. వేదికపై ఉన్న కొందరు వక్తలు ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం , ఆయన తీరుపై అత్యంత అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. సంఘీభావ సభ కాస్తా పవన్ కల్యాణ్ టార్గెట్ సభగా మారిపోయిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌పై కొంతమంది చేసిన అనుచిత వ్యాఖ్యలు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ఏపీ బీజేపీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 12 సంవత్సరాల తర్వాత కూడా ప్రాంతీయ భేదాలు, ప్రజల సెంటిమెంట్ రెచ్చగొట్టడం దేనికి సంకేతం? ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలు, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన తప్పును తానే ఒప్పుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా వేదికలపై మాట్లాడే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ సమావేశంలో చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో జనసేన శ్రేణులు భగ్గుమన్నాయి. పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించిన వారిపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తున్నారు. పవన్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడిన మేధావులను బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదంపై మేధావి వర్గంలో కూడా చీలిక కనిపిస్తోంది. నాగేశ్వర్‌పై కేసులను ఖండించడంలో తప్పు లేదని, కానీ అదే సమయంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను వ్యక్తిగతంగా దూషించడం వల్ల అసలు సమస్య పక్కదారి పడుతుందని కొందరు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత దూషణలకు మధ్య ఉన్న గీతను మేధావులు గుర్తించకపోతే వారి విశ్వసనీయత దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

# జిల్లా రైతులను పగలే దోచుకుంటున్న ఎరువుల వ్యాపారులు,ఫర్టిలైజర్ యజమానులు

అక్రమాలను తెలిసి తెలియనట్టుగా వదిలే యడం సిగ్గుచేటు, చోద్యం చూస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు

ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పక్కనపెట్టి అధిక ధరలు వసూలు చేస్తూ రైతులరక్తాన్ని పీల్చుతున్న వ్యాపారులు:

రైతుల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకొని వేల రూపాయలు అదనంగా వసూలు చేసి దోపిడీకి పాల్పడుతున్న ఎరువుల వ్యాపారులు:

పత్తి గింజల విక్రయాల్లో భారీ స్థాయిలో గోల్మాల్ నాసిరకం గింజలను బ్రాండెడ్ కంపెనీల పేర్లతో రైతులకు బలవంతంగా మోపుతున్న ఫర్టిలైజర్ షాప్ యజమానులు:

రైతులకు బిల్లులు ఇవ్వకుండా అక్రమంగా అమ్మకాలు చేస్తున్న అధికారులు మాత్రం వ్యాపారస్తులతో కుమ్మక్కై నోరు మూసుకొని ఉండడం విడ్డూరం:

రైతులకు కాపాడాల్సిన అధికారులు,వ్యాపారస్తు లకు కాపలదారులుగా మారడం దారుణం:

రైతులు ఎన్నిసార్లు ఫిర్యా దు చేసిన స్పందించని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తమ బాధ్య తలను పూర్తిగా మర్చి పోయారు:బిబిబి

ఇప్పటికైనా జిల్లా వ్యవ సాయ శాఖ అధికారులు స్పందించి ప్రత్యేక తనిఖీ లు నిర్వహించి అధిక ధర లకు ఎరువులు అమ్ముతు న్న దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి:

నకిలీ పత్తి గింజల విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి:సిపిఎం పార్టీ సిర్పూర్ (టి) నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్:

**మే 28, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం సిపిఎం పార్టీ సిర్పూర్(టి) నియో జకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ చరవాణి పై తెలిపిన వివరాల ప్రకారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎరువుల వ్యాపారులు, ఫర్టిలైజర్ షాప్ యజమా నులు రైతులను పగలే దోచుకుంటు న్నారని అన్నారు.వీరి అక్రమాలను తెలిసి తెలియనట్టుగా వదిలేయడం సిగ్గుచేటని తీవ్రస్థాయిలో మండి పడ్డారు. సిపిఎం పార్టీ సిర్పూర్ (టి) నియో నియోజకవర్గం కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పక్కన పెట్టి ఇష్టా రాజ్యంగా అధిక ధరలకు ఎరువులు అమ్ముతూ రైతుల రక్తాన్ని పీల్చుతు న్న వ్యాపారులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇది అధికారుల వైఫల్యా నికి నిదర్శనమని అన్నారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తుంటే, వ్యాపారులు మాత్రం రైతుల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకొని వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా పత్తి గింజల విక్రయాలలో భారీ స్థాయిలో గోల్మాల్ జరుగుతోందని అన్నారు. నాసిరకం నకిలీ గింజలను బ్రాండెడ్ కంపెనీల పేర్లతో రైతులపై బలవంతంగా మోపుతు న్నారని అన్నారు.బిల్లులు ఇవ్వకుండా అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం వ్యాపారులతో కుమ్మక్కై నోరు మూసుకొని కూర్చోవడం అనుమానాలకు తావిస్తోందని తీవ్ర ఆరోప ణలు చేశారు.రైతులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా జిల్లా



వ్యవసాయ శాఖ అధికారులు స్పందించకుండా తమ బాధ్యతలను పూర్తిగా మరిచిపోయారని అన్నారు. రైతులను కాపాడాల్సిన అధికారులు వ్యాపారులకు కాపలాదా రులుగా మారడం దారుణ మని విమర్శించారు.వెంటనే జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్న దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని, నకిలీ పత్తి గింజల విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే సిపిఎం పార్టీ రైతులతో కలిసి భారీ ఆందోళనలు, ముమ్మరం చేస్తామని తెలిపారు. నిరసనలు, ధర్నాలు, కార్యాలయాల ముట్టడులు నిర్వహిస్తామని హెచ్చరించా రు.రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటున్న వ్యాపారులు, వారికి అండగా నిలుస్తున్న అధికారులను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో క్షమించరని అన్నారు.

# సగానికి తగ్గిన వెంచర్ ఇన్వెస్ట్‌మెంట్స్

వెంచర్ క్యాపిటల్, ప్రయివేట్ ఈక్విటీ(పీఈ) ఫండ్స్ పెట్టుబడులు గత నెలలో సగానికి క్షీణించాయి. వెరసి ఏప్రిల్‌లో 38 డీల్స్ ద్వారా 2.7 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ప్రధానంగా డాలరుతో మారకంలో రూపాయి క్షీణత, రాజకీయ భౌగోళిక ఆందోళనలు దెబ్బతీశాయి. ఐవీసీఏ, కన్సల్టెన్సీ సంస్థ ఈవై విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025 ఏప్రిల్‌తో పోలిస్తే విలువలో 50 శాతం తగ్గాయి. 2026 ఏప్రిల్‌లో 83 లావాదేవీలు నమోదయ్యాయి. ఇవి 29 నెలల కనిష్టంకాగా.. గతేడాది ఏప్రిల్‌లో 134, ఈ ఏడాది మార్చిలో 131 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. డాలరుతో మారకంలో రూపాయి 96 స్థాయికి పడిపోవడం, అధికస్థాయిలలో కొనసాగుతున్న ముడిచమురు ధరలు, రాజకీయ భౌగోళిక ఆందోళనలు పెట్టుబడులను ప్రభావితం చేసినట్లు ఈవై పార్ట్‌నర్ వివేక్ సోనీ పేర్కొన్నారు. ఐసీఐసీఐ ప్రుడెన్సియల్ ఆల్టర్నేటివ్స్ 28.3 కోట్ల డాలర్ల పెట్టుబడులు గత నెలలో నమోదైన అతిపెద్ద డీల్‌గా నివేదిక తెలియజేసింది. బెంగళూరు, పుణేలలో ఆర్ఎంజెడ్ కార్యాలయ ఆస్తులలో ఇన్వెస్ట్ చేసినట్లు వెల్లడించింది.

## అందుబాటులోకి ఐటీఆర్--2

**న్యూఢిల్లీ:** ఆదాయపన్ను శాఖ 2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి (2025--26 ఆర్థిక సంవత్సరం) ఐటీఆర్--2 (రిటర్నుల పత్రం)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఈ ఫైలింగ్ పోర్టల్‌పై రిటర్నుల దాఖలు సాధ్యపడుతుంది. వ్యాపారం లేదా వృత్తి నుంచి ఎలాంటి ఆదాయం లేని వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్‌యూఎఫ్‌లు), మూలధన లాభాలు ఆర్జించి ఉంటే ఐటీఆర్--2ను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నెల 15న ఐటీఆర్--1, ఐటీఆర్--4 పత్రాలను సైతం ఆదాయపన్ను శాఖ అందుబాటులోకి తేవడం గమనార్హం. వ్యక్తిగత ఆదాయపన్ను చెల్లింపుదారులు ఐటీఆర్--1, 2 దాఖలుకు జూలై 31 తుది గడువుగా ఉంది. అదనంగా, ఈసారి ఐటీఆర్--2 ఫారంలో పన్ను చెల్లింపుదారుల కోసం కొన్ని కీలక మార్పులు చేసినట్లు ఆదాయపన్ను శాఖ వెల్లడించింది. ముఖ్యంగా విదేశీ ఆస్తులు, క్రిప్టో కరెన్సీ లావాదేవీలు, అధిక విలువ గల పెట్టుబడుల వివరాలను మరింత స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. అలాగే ముందుగా నింపిన సమాచారం (ప్రీ--ఫిల్డ్) సౌకర్యాన్ని కల్పించడం వల్ల బ్యాంక్ వడ్డీలు, డివిడెండ్‌లు, టీడీఎస్ వివరాలు ఆటోమేటిక్‌గా కనిపించే అవకాశం ఉంది. దీంతో రిటర్నుల దాఖలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అధికారులు పేర్కొన్నారు.

# తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

**వర్షానికి తడిసిన 10 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లుకు తరలింపు**

**అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు**

**రాజన్న సిరిసిల్ల :** తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది. జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## మారుతొన్న అస్సామ్..భాషా సామరస్యం

ఈశాన్య రాష్ట్రం అస్సాం ఎప్పుడూ భాషా సమస్యలకు పర్యాయపదంగా నిలిచింది. బెంగాలీ?అస్సామియా ఘర్షణలు, జనాభా లెక్కల సమయంలో జరిగిన అల్లర్లు, బోడోలాండ్ ఉద్యమం ? ఈ అన్నీ భాషా గుర్తింపు కోసం జరిగిన దీర్ఘకాలిక పోరాటాలు. ఒక్క భాషను ఆధిపత్యం వహింపజేయాలనే ప్రయత్నాలు రాష్ట్రాన్ని రక్తసిక్తం చేశాయి. కానీ 2026 మే 26న జరిగిన ఒక ఘటన ఆ చరిత్రను పూర్తిగా మార్చేసింది. అస్సాం అసెంబ్లీలో 9 భాషల్లో పదవీ ప్రమాణ స్వీకారం జరగడం దేశంలోనే అపూర్వమైన సంఘటన. ఇది కేవలం ఒక ఆడంబరం కాదు.. భాషా వైవిధ్యాన్ని సమస్యగా కాకుండా బలంగా మార్చే రాజకీయ పరిపక్వత.16వ అస్సాం అసెంబ్లీలోని 124 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు. వారు తొమ్మిది భాషల్లో ప్రమాణం చేయడం అస్సాం అసెంబ్లీ చరిత్రలో మొదటిసారి 124 మందిలో 75 మంది అస్సామియా భాషలో ప్రమాణం చేశారు. ఇక 17 మంది సంస్కృతంలో ప్రమాణం చేసి చరిత్ర సృష్టించారు. బోడో, అహోం, టీ కమ్యూనిటీ, ప్లెయిన్స్ సముదాయాల నుంచి వచ్చిన నాయకులు ఈ ప్రాచీన భాషను ఎంచుకున్నారు. ఇక తొమ్మిది మంది బెంగాలీలో ఎనిమిది మంది బోడో భాషలో ప్రాణం చేశారు. రభా, కర్బి, రాజ్‌బంశీ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మిగతావారు ప్రమాణస్వీకారం చేశారు.ప్రో?టెం స్పీకర్ చంద్రమోహన్ పటోవరి ప్రమాణం చేయించగా, సీఎం హిమంత బిశ్వా సర్మా అస్సామియాలో ప్రమాణం చేశారు. రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో లేని భాషలైన రాభా, కర్బి, రాజ్‌బంశీలను కూడా అనుమతించడం ఈ ఘటనను మరింత ప్రత్యేకం చేసింది.గతంలో భాషా ఉద్యమాలు విభజనను పెంపొందించాయి. బెంగాలీలపై అస్సామియా జాతీయవాదం, బోడోల గిరిజన హక్కుల పోరాటం ? ఇవన్నీ రాష్ట్ర స్థిరత్వానికి భంగం కలిగించాయి.